www.eenadupratibha.net

# ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన కార్యాలయం ఉన్న నగరం ఏది?

1) ఇండోర్ 2) భోపాల్ 3) జబల్‌పూర్ 4) గ్వాలియర్

**2.** 'ఆస్తి హక్కు' గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో ప్రస్తావించారు?

1) 11 2) 12 3) 13 4) 14

**3.** 'బాబ్రీ మసీదు' విధ్వంసం ఎవరి కాలంలో జరిగింది?

1) ఆర్. వెంకట్రామన్ 2) శంకర్‌దయాళ్ శర్మ 3) జ్ఞానీ జైల్‌సింగ్ 4) కె.ఆర్. నారాయణన్

**4.** 'విధాన సభలకు గవర్నరు ఒక ఆంగ్లో ఇండియన్‌ను నియమించవచ్చు' అనేది ఏ అధికరణ ప్రకారం రాజ్యాంగంలో పొందుపరిచారు?

1) 332 2) 333 3) 331 4) 330

**5.** గవర్నరును అభిశంసించే అధికారం ఎవరికి ఉంది?

1) పార్లమెంటు 2) రాష్ట్ర అసెంబ్లీ

3) సుప్రీం కోర్టు 4) ఎవరూ అభిశంసించలేరు

**6.** ఏ కమిటీ/ కమిషన్ ప్రాథమిక విద్య కోసం ప్రత్యేక అధ్యాయం రాజ్యాంగంలో ఉండాలని సలహా ఇచ్చింది?

1) రాజమన్నార్ 2) స్వరణ్ సింగ్ 3) సర్కారియా 4) కొఠారి కమిషన్

**7.** పార్లమెంటు ఉభయ సభల్లో దేనిలోనైనా సభ్యత్వ, అనర్హతలు, తలెత్తే సమస్యల గురించి ఎవరు నిర్ణయం తీసుకుంటారు?

1) ఎన్నికల సంఘం

2) సంబంధిత పార్లమెంటు సభ

3) భారత ప్రధాన న్యాయమూర్తి

4) ఎన్నికల సంఘంతో సంప్రదించిన తర్వాత రాష్ట్రపతి

**8.** 'ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో చేర్చడానికి కారణం ఆర్థిక సమానత్వం సాధించాలనే లక్ష్యం' అని రాజ్యాంగ సభలో చెప్పిన వారు -

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) కె.ఎం. మున్షీ

3) బి.ఆర్. అంబేడ్కర్ 4) డా. ఎస్. రాధాకృష్ణన్

**9.** స్వరాజ్ పార్టీని ఎవరు స్థాపించారు?

1) ఎం.జి. రనడే 2) బాలగంగాధర్ తిలక్

3) గోపాలకృష్ణ గోఖలే 4) చిత్తరంజన్ దాస్

**10.** 371ఎ అధికరణం కింద ఏ రాష్ట్రానికి ప్రత్యేక హక్కులున్నాయి?

1) సిక్కిం 2) అసోం 3) నాగాలాండ్ 4) గోవా

**11.** 'ప్రవేశిక' రాజ్యాంగంలో అంతర్భాగం కాదని రాజ్యాంగ సభలో చెప్పినవారు?

1) మహవీర్ త్యాగి 2) సచ్చిదానంద సిన్హా 3) బి.ఆర్. అంబేడ్కర్ 4) డి.పి. ఖైతాన్

www.eenadupratibha.net

12. భారత సమాఖ్య విధానానికి ఆధారం ఏది?

1) స్విట్జర్లాండ్ 2) అమెరికా 3) రష్యా 4) కెనడా

13. 'ప్రాథమిక హక్కులు' అనేవి ఏ దేశ రాజ్యాంగంలోని 'బిల్ ఆఫ్ రైట్'ను పోలి ఉన్నాయి?

1) అమెరికా 2) ఇంగ్లండ్ 3) ఐర్లాండ్ 4) కెనడా

14. ఏ సవరణ ప్రకారం గోవా 25వ రాష్ట్రంగా అవతరించింది?

1) 65వ 2) 56వ 3) 76వ 4) 62వ

15. రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1) ప్రధానమంత్రి 2) హోంమంత్రి 3) కేబినెట్ సెక్రటరీ 4) హోం సెక్రటరీ

16. బి.పి. మండల్ కమిషన్‌ను ఏ ప్రభుత్వం ఏర్పాటు చేసింది?

1) జనతా ప్రభుత్వం 2) దేవె గౌడ 3) రాజీవ్ గాంధీ 4) వి.పి. సింగ్

17. '18వ లా కమిషన్' ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) బి.ఎన్. శ్రీకృష్ణ 2) ఎ.ఆర్. లక్ష్మణన్

3) ఎ.ఎస్. ఆనంద్ 4) టి. వెంకట్రామ అయ్యర్

18. 'పర్యావరణ పరిరక్షణ చట్టం' ఏ సంవత్సరంలో చేశారు?

1) 1987 2) 1986 3) 1988 4) 1991

19. 'అంతర రాష్ట్ర మండలి' గురించి తెలిపే అధికరణం ఏది?

1) 263 2) 280 3) 252 4) 256

20. 104వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలకు సంబంధించి జవహర్‌లాల్ నెహ్రూ స్మారక పురస్కారం ఎవరికి లభించింది?

1) పొదిలి అప్పారావు 2) డాక్టర్ వెంకటేశ్వర్లు

3) బలదేవ్ రాజ్ 4) అశోక్ కుమార్ సక్సేనా

21. ప్రత్యర్థుల రాడార్‌కు చిక్కకుండా క్షిపణి దాడులతో విధ్వంసం సృష్టించగల స్కార్పిన్ తరగతికి చెందిన రెండో జలాంతర్గామి ఏది?

1) INS అరిహంత్ 2) INS కద్మత్ 3) ఖండేరి 4) కల్వరి

22. ఇటీవల సిరియా వెళుతూ నల్లసముద్రంలో కూలిపోయిన రష్యన్ విమానం ఏది?

1) TU – 94 2) TU – 124 3) TU – 134 4) TU – 154

23. అమెరికాలో ఉన్న కాలిఫోర్నియాలోని మిలటరీ బేస్ నుంచి ప్రయోగించిన **'ఆక్విలా'** డ్రోన్ విమానం ఏ సామాజిక అనుసంధాన వేదికకు సంబంధించింది?

1) ట్విట్టర్ 2) ఫేస్ బుక్ 3) వాట్సప్ 4) మైక్రోసాఫ్ట్

24. కేంద్ర ప్రభుత్వం 'విద్యాంజలి' పథకాన్ని ఎప్పుడు ప్రారంభించింది?

1) 2016, జూన్ 16 2) 2016, మే 1

3) 2016, ఏప్రిల్ 14 4) 2016, ఏప్రిల్ 30

25. పులులపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2016లో టైగర్ ఎక్స్‌ప్రెస్‌ను ఏ స్టేషన్‌లో ప్రారంభించింది?

1) హజ్రత్ నిజాముద్దీన్ 2) చెన్నై సెంట్రల్

3) సఫ్దర్‌జంగ్ 4) ఎగ్మోర్

**26.** ఇటీవల ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) గద్దె అనూరాధ
2) పంచుమర్తి అనూరాధ
3) నన్నపనేని రాజకుమారి
4) ముళ్లపూడి రేణుక

**27.** 'హార్న్‌బిల్ పండగ' కింది ఏ రాష్ట్రానికి సంబంధించింది?

1) అరుణాచల్‌ప్రదేశ్
2) అసోం
3) నాగాలాండ్
4) మేఘాలయ

**28.** నేషనల్ క్రైం రిపోర్ట్సు - 2016 ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం ఏది?

1) రాజస్థాన్
2) తమిళనాడు
3) ఉత్తర్‌ప్రదేశ్
4) ఆంధ్రప్రదేశ్

**29.** నైపుణ్య భారత్ ప్రచారకర్తగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఎవరిని నియమించింది?

1) దీపికా పదుకొణె
2) సచిన్ తెందూల్కర్
3) అమితాబ్ బచ్చన్
4) ప్రియాంక చోప్రా

**30.** 2016 పారా ఒలింపిక్స్ పతకాల పట్టికలో అమెరికా ఎన్నో స్థానంలో నిలిచింది?

1) 4
2) 3
3) 5
4) 6

**31.** సానియా మీర్జా ఆత్మకథను 2016లో హైదరాబాద్ నగరంలో ఎవరు ఆవిష్కరించారు?

1) అమితాబ్ బచ్చన్
2) అమీర్‌ఖాన్
3) షారూఖ్ ఖాన్
4) సల్మాన్ ఖాన్

**32.** దేశంలోనే అతి చిన్న ఫైనాన్స్ బ్యాంకు కేంద్ర కార్యాలయాన్ని ఏ నగరంలో ఏర్పాటు చేశారు?

1) జలంధర్
2) చండీగఢ్
3) పంచకుల
4) అమృత్‌సర్

**33.** జపాన్‌కు చెందిన ఆర్థిక సేవల సంస్థ 'నొమురా' 2017 సంవత్సరానికి భారతదేశం వృద్ధి రేటు ఎంత శాతంగా ఉంటుందని అంచనా వేసింది?

1) 7.7%
2) 7.1%
3) 6.9%
4) 6.7%

**34.** **'అంతర్జాతీయ డబ్లిన్ సాహిత్య పురస్కారం'** పొందిన భారతీయ అమెరికన్ ఎవరు?

1) అమితాబ్ శర్మ
2) శశికాంత్ శర్మ
3) అఖిల్ శర్మ
4) అమితాబ్ కాంత్

**35.** 2017 గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'అశోక్ చక్ర' పురస్కారం ఎవరికి ప్రదానం చేశారు?

1) హవాల్దార్ హంగ్‌పన్ దాదా
2) వీర్‌సింగ్
3) పీటర్ థామస్
4) యాస్మిన్ నూక

**36.** కామన్వెల్త్ తొలి మహిళా సెక్రటరీ జనరల్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

1) తనుశ్రీ ఫరీక్
2) పట్రిసియా స్కాట్లండ్
3) అర్చనా రామసుందరం
4) రాధికా మీనన్

**37.** పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

1) మే 3
2) మే 14
3) మే 13
4) మే 11

**38.** నేపాల్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక సాహిత్య పురస్కారం పొందిన 'పవన్ కుమార్ చామ్లింగ్' ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి

1) సిక్కిం
2) అరుణాచల్ ప్రదేశ్
3) మేఘాలయా
4) త్రిపుర

**39.** 2016 - ఐపీఎల్-9 విజేతగా నిలిచిన జట్టు ఏది?

1) సన్‌రైజర్స్ (హైదరాబాద్)
2) రాయల్ ఛాలెంజర్స్ (బెంగళూరు)
3) ముంబయి ఇండియన్స్
4) గుజరాత్ లయన్స్

**40.** 2016లో జరిగిన కృష్ణా పుష్కరాల ముగింపు కార్యక్రమాన్ని ఎక్కడ నిర్వహించారు?

1) పద్మావతి ఘాట్ 2) పున్నమి ఘాట్ 3) ఫెర్రి ఘాట్ 4) దుర్గా ఘాట్

**41.** 'పుట్టిన ప్రతి బిడ్డా ఒక కొత్త శ్రామికుడు' అని అన్నదెవరు?

1) మాల్థస్ 2) కానెన్ 3) మార్క్స్ 4) ప్రిన్స్

**42.** కోనేరు రంగారావు కమిటీ నివేదిక ప్రధానంగా కిందివాటిలో దేనితో సంబంధం కలిగి ఉంది?

1) గరిష్ఠ పరిమితుల మిగులు భూమి

2) ప్రభుత్వం అసైన్డ్ భూమి

3) జాతి, తెగల సంస్కరణలు

4) షెడ్యూల్డ్ కులాల సంస్కరణలు

**43.** 'మాచ్‌ఖండ్ జలవిద్యుత్ ప్రాజెక్టు'ను ఏ ప్రణాళికా కాలంలో ఏర్పాటు చేశారు?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**44.** భారతదేశంలో మానవాభివృద్ధి సూచీని తయారు చేసేది ఎవరు?

1) మానవ వనరుల మంత్రిత్వ శాఖ 2) ప్రణాళిక సంఘం

3) జాతీయ శాంపుల్ సర్వే 4) జాతీయ అభివృద్ధి మండలి

**45.** జాతీయ ఆదాయం లెక్కింపులో చేర్చని అంశం ఏది?

1) ప్రత్యక్ష పన్నులు 2) పరోక్ష పన్నులు

3) వేతనాలు 4) డివిడెండ్లు

**46.** 'గనుల తవ్వకం' అనేది ఏ రంగానికి చెందింది?

1) ప్రాథమిక రంగం 2) సేవల రంగం

3) పారిశ్రామిక రంగం 4) అవస్థాపనా సౌకర్యాల రంగం

**47.** TIMES అనే ప్రభుత్వేతర సంస్థ **'రాజీవ్ సెంటర్లను'** ఏర్పాటు చేయడానికి దేని ద్వారా అనుమతించారు?

1) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ 2) భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

3) టాటా కన్సల్టెన్సీ సర్వీసు 4) ఇన్ఫోసిస్ నెట్‌వర్క్ సర్వీసు

**48.** ఆదాయ పంపిణీ విశ్లేషణకు ఉపయోగపడే అంశం-

1) మధ్యగత కుటుంబ ఆదాయం 2) సగటు కుటుంబ ఆదాయం

3) ప్రామాణిక కుటుంబ ఆదాయం 4) బాధిత కుటుంబ ఆదాయం

**49.** జాతీయ అభివృద్ధి మండలిని ఎప్పుడు స్థాపించారు?

1) 1950 2) 1952 3) 1956 4) 1948

**50.** రెండు దేశాల కొనుగోలు శక్తుల సమానత్వ స్థాయిని ఏది నిర్ణయిస్తుంది?

1) విదేశీ మారక రేటు 2) విదేశీ మారక చెల్లింపుల శేషం

3) విదేశీ వ్యాపార శేషం 4) వర్తక నిబంధనలు

**51.** సాఫ్ట్ డ్రింక్స్‌లో కలిపే తీపి పదార్థం-

1) గ్లూకోజ్ 2) ఫ్రక్టోజ్ 3) గ్లిసరాల్ 4) ఎస్పర్‌టేమ్

**52.** కిందివాటిలో ఏది సముద్రపు కలుపు నుంచి లభిస్తుంది?

1) గంధకం 2) వెనెడియం 3) అయోడిన్ (నాచు నుంచి) 4) ఆర్గాన్

**53.** కిందివాటిలో దేనికి ఒక గ్రాముకు అత్యధికంగా కేలరీలు ఉంటాయి?

1) ప్రొటీన్‌లు 2) కొవ్వులు 3) చక్కెర 4) గ్లూకోజ్

**54.** శరీరంలోని అన్ని భాగాలను సమతాస్థితిలో ఉంచే మెదడులోని భాగం -

1) ఘ్రాణ లంబికలు 2) అనుమస్తిష్కం 3) మస్తిష్క అర్ధ 4) దృష్టి లంబికలు

**55.** ఆమ్నియో సెంటిసిస్ అనే పద్ధతి ద్వారా ......

1) తల్లిగర్భంలోని పిండం పరిస్థితిని నిర్ధారిస్తారు

2) అమైనో ఆమ్లాలను వేరుచేస్తారు

3) ప్రొటీన్లలోని అమైనో ఆమ్లాల వరుసను నిర్ణయిస్తారు

4) అబార్షన్ చేస్తారు

**56.** మొక్కల్లో బాష్పోత్సేక శాతం అధికంగా ఉండే సమయం-

1) ఉదయం 2) మధ్యాహ్నం కంటే ముందు

3) మధ్యాహ్న సమయం 4) మధ్యాహ్నం తర్వాత

**57.** మనం రోజూ ఉపయోగించే అల్లం మొక్కలోని ఏ భాగం?

1) కాండం 2) రైజోమ్ 3) వేరు 4) కార్న్

**58.** 'డిజిటాలిన్' అనే ఆల్కలాయిడ్ ఏ మొక్క నుంచి లభిస్తుంది?

1) ఫాక్స్‌గ్లోవ్ 2) డెడ్లీనైట్ షేడ్ 3) బిళ్ల గన్నేరు 4) పాయిజన్ నట్

**59.** కోరింత దగ్గును కలగజేసే వ్యాధి కారకం-

1) బ్రాడిటెల్లీ బ్రాంకి సెప్టికా 2) మైకోప్లాస్మా 3) ఇన్‌ఫ్లుయెంజా 4) బోర్డెటెల్లా పెర్ట్యూసిస్

**60.** భారతదేశంలో 1942లో వరిపంటను నాశనం చేసి 'బెంగాల్ కరవు'ను సృష్టించిన శిలీంద్రం ఏది?

1) ఒఫియోబోలస్ గ్రామినిస్ 2) పిథియం అఫాని డెర్మెటమ్

3) హెల్మింథ్ స్పోరియా ఒరైజా 4) ఫైటాప్తెరా పారసైటికా

**61.** ఈశాన్య భారతంలో ఇటీవల ప్రారంభించిన అత్యంత వేగవంతమైన సూపర్ కంప్యూటర్ -

1) పరమ్ కాంచన గంగ 2) పరమ్ ఇషాన్

3) పరమ్ యువ 4) పరమ్ 8000

**62.** భారతదేశంలో మొదటి లిగో (Laser Interferometre Gravitational Wave Observatory)ని ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నారు?

1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు 3) తెలంగాణ 4) మహారాష్ట్ర

**63.** భారతదేశంలో నేరస్థుల జన్యు సంబంధింత ఆధారాలను సేకరించిన మొదటి రాష్ట్రం ఏది?

1) ఆంధ్రప్రదేశ్ 2) కేరళ 3) తెలంగాణ 4) హరియాణ

**64.** ఇటీవల అంతర్జాతీయ ఖగోళ శాస్త్రవేత్తలు అంగారక గ్రహం పై ఉన్న **'కార్టర్'**కు **'లాంగ్ టాంగ్'** అని పేరు పెట్టారు. అయితే **'లాంగ్‌టాంగ్'** అనేది ఏ దేశంలోని గ్రామం పేరు?

1) చైనా 2) నేపాల్ 3) భూటాన్ 4) మయన్మార్

**65.** కిందివాటిలో భారతదేశం ప్రయోగించిన సమాచార ఉపగ్రహం ఏది?

1) ఇన్‌శాట్ – 3A 2) ఆస్ట్రోశాట్ 3) మంగళ్‌యాన్ 4) సరళ్

**66.** సిరంజి పిస్టన్‌ను నొక్కినప్పుడు దానిలోని ద్రవం పైకి ఎగబాకడానికి కారణం

1) తలతన్యతా ధర్మం

2) సంసంజన బలాలు

3) వాతావరణ పీడనం యొక్క చర్య

4) కేశనాళికీయతా ధర్మం

**67.** కింది ఉష్ణోగ్రతల్లో ఏ ఉష్ణోగ్రత వద్ద సెల్సియస్, ఫారన్‌హీట్ మానాలు సమానంగా ఉంటాయి?

1) 40 2) –40 3) 574.6 4) 475.6

**68.** గాలిలో ధ్వని తరంగాలు ఏ రకమైన తరంగాలు?

1) తిర్యక్ తరంగాలు 2) అనుదైర్ఘ్య తరంగాలు

3) పై రెండూ 4) స్థిర తరంగాలు

**69.** బాల్‌పాయింట్ పెన్ను కింద ఇచ్చిన ఏ సూత్రం ఆధారంగా పనిచేస్తుంది?

1) స్నిగ్ధత 2) బాయిల్ నియమం

3) గురుత్వాకర్షణ బలం 4) తలతన్యత

**70.** సూపర్ కండక్టర్ యొక్క విద్యుత్ నిరోధం-

1) శూన్యం 2) అనంతం 3) ధనాత్మకం 4) రుణాత్మకం

**71.** కాంతి విద్యుత్ ఫలితానికి సరైన వివరణ ఇచ్చినవారు-

1) న్యూటన్ 2) హాల్‌వాక్స్ 3) మిల్లికాన్ 4) ఐన్‌స్టీన్

**72.** చిలికినప్పుడు వెన్న వేరు కావడానికి కారణం-

1) అభికేంద్ర బలం 2) అపకేంద్ర బలం 3) తలతన్యత 4) స్నిగ్ధత

**73.** యుద్ధాల్లో ఉపయోగించే విషపూరిత **'లెవి సైట్'** వాయువును దేని నుంచి తయారు చేస్తారు?

1) క్లోరిన్ 2) అమ్మోనియా 3) ఎసిటలీన్ 4) నైట్రోబెంజిన్

**74.** సెప్టిక్ ట్యాంక్ నుంచి విడుదలయ్యే వాయువు ఏది?

1) మీథేన్ 2) అమ్మోనియా 3) హైడ్రోజన్ 4) నైట్రోజన్

**75.** ద్రవస్థితిలో ఉండే అలోహం-

1) పాదరసం 2) బ్రోమిన్ 3) క్లోరిన్ 4) అయోడిన్

**76.** LOVE : KMSA : : HATE : ........?

1) GODA 2) DRXD 3) ICWI 4) GYQA

**77.** కిందివాటిలో భిన్నమైన దాన్ని గుర్తించండి.

1) తాబేలు 2) కోడి 3) బాతు 4) తిమింగలం

**78.** వైద్యుడు : రోగ నిర్ధారణ :: న్యాయమూర్తి : ?

1) న్యాయస్థానం 2) తీర్పు 3) శిక్ష 4) న్యాయవాది

**79.** ప్రశ్నార్థకం ఉన్నచోట ఉండాల్సిన సంఖ్యను గుర్తించండి.




1) 8 2) 7 3) 9 4) 11

**80.** కింది పటంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



1) 27 2) 25 3) 23 4) 21

**81.** ఆగ్నేయాన్ని ఉత్తరంగా, ఈశాన్యాన్ని పడమరగా; మిగిలిన దిక్కులన్నీ ఇదేవిధంగా మారినప్పుడు తూర్పు దిశ ఏది?

1) ఈశాన్యం 2) వాయవ్యం 3) నైరుతి 4) ఆగ్నేయం

**82.** $\frac{1}{18}, \frac{1}{54}, \frac{1}{36}, \frac{1}{24}, ......$ ?

1) $\frac{1}{32}$ 2) $\frac{1}{9}$ 3) $\frac{1}{16}$ 4) $\frac{1}{18}$

**83.** "TRANSFORMATION" అనే పదంతో రూపొందే పదం కింది వాటిలో ఏది?

1) TRANSFER 2) INFORMER

3) TRANSACTION 4) INFORMANT

**84.** ఒక మహిళను చూపిస్తూ ఒక వ్యక్తి “ఆమె తల్లి ఏకైక కూతురు నా యొక్క తల్లి అయినట్లయితే ఆ మనిషికి, మహిళకు మధ్య సంబంధం ఏమిటి?

1) తండ్రి 2) సోదరుడు 3) పినతండ్రి 4) కుమారుడు

**85.** ప్రశ్నార్థకం ఉన్న చోట ఉండాల్సిన అంకెను గుర్తించండి.




1) 1 2) 2 3) 3 4) 4

www.eenadupratibha.net www.eenadupratibha.net

**86 – 88:** ఇచ్చిన పైఛార్టు ఆధారంగా ప్రశ్నలను సాధించండి. ఒక వ్యక్తి ఖర్చులు, ఆదాయం కింది విధంగా ఉన్నాయి.




**86.** ప్రతి నెలకు తనకు వచ్చే ఆదాయంలో ఇంటి అద్దె కింద ప్రతినెలా రూ.300 చెల్లిస్తే అతడి మిగులు ఎంత?

1) రూ. 65 2) రూ. 1600 3) రూ. 650 4) రూ. 500

**87.** మిగతా ఖర్చుల అన్నింటితో పోలిస్తే తన ఆదాయంలో ఎంత ఎక్కువ ఫీజులకు చెల్లిస్తున్నాడు?

1) 65° 2) 160° 3) 52° 4) 25°

**88.** వ్యక్తి మొత్తం ఆదాయం రూ.7200 అనుకుంటే దుస్తుల కింద నెలకు ఎంత ఖర్చు చేస్తున్నాడు?

1) రూ. 300 2) రూ. 500 3) రూ. 1000 4) రూ. 1500

**89.** ఒక ప్రత్యేక కోడ్‌లో STAMPని HGZNKగా రాస్తే, అదే కోడ్‌లో TRACKను ఎలా రాయాలి?

1) GIZXP 2) GZIPX 3) ZIGXP 4) PXGIZ

**90.** ఒక అల్మారాలో A, B, C, D, E అనే పుస్తకాలు కింది విధంగా ఉన్నాయి?

i) C పుస్తకం Dపై ఉంది

ii) A కింద E ఉంది

iii) A పైన D ఉంది

iv) E కింద B ఉంది

అయితే అన్నిటి కంటే అడుగున ఉన్న పుస్తకం ఏది?

1) E 2) B 3) C 4) A

**91.** 34 మంది విద్యార్థులు ఉన్న ఒక తరగతిలో రమేష్ స్థానం 16 అయితే చివరి నుంచి అతడి స్థానం ఎంత?

1) 24 2) 19 3) 27 4) 14

**92.** రచయిత, పాఠకుడికి సంబంధించిన విధంగా, ఉత్పత్తిదారుడు .... కు సంబంధించినవాడు

1) అమ్మకందారు 2) వినియోగదారుడు

3) సృష్టికర్త 4) కాంట్రాక్టరు

**93.** కిందివాటిలో భిన్నమైన దాన్ని గుర్తించండి.

1) 43 : 6 2) 28 : 8 3) 50 : 7 4) 36 : 5

**94.** ఒక కోడ్ భాషలో 37 అంటే which class, 583 అంటే caste and class అవుతుంది. అయితే caste కోడ్ నెంబరు ఎంత?

1) 3  2) 7  3) 8  4) 5 లేదా 8

**95.**




పై పటంలో ప్రశ్నార్థకం గుర్తున్న ప్రదేశంలోని అంకెను గుర్తించండి.

1) 75  2) 26  3) 25  4) 20

**96.** 'భారతీయ ముస్లింలీగ్' ప్రచురించిన వార్తా పత్రిక ఏది?

1) ఇంక్విలాబ్  2) క్వామ్  3) స్టార్ ఇండియా  4) బాంబే క్రానికల్

**97.** కిందివారిలో 1919లో అఖిల భారత ఖిలాఫత్ సదస్సుకు ఎన్నికైన వారు ఎవరు?

1) షౌకాత్ అలీ  2) మౌలానా మహ్మద్ అలీ
3) మహ్మద్ అలీ జిన్నా  4) మహాత్మా గాంధీ

**98.** భారత జాతీయ కాంగ్రెస్ మొదటి ముస్లిం అధ్యక్షుడు ఎవరు?

1) అబుల్ కలాం ఆజాద్  2) బద్రుద్దీన్ త్యాబ్జీ
3) సయ్యద్ అహ్మద్ ఖాన్  4) మహ్మద్ అలీ జిన్నా

**99.** భారత రాజ్యాంగంపై అత్యధిక ప్రభావం చూపిన చట్టం ఏది?

1) 1773 చట్టం  2) 1909 చట్టం  3) 1919 చట్టం  4) 1935 చట్టం

**100.** కిందివారిలో జైలులో నిరాహారదీక్ష చేస్తూ మరణించిన వారెవరు?

1) జతిన్ ముఖర్జీ  2) సచిన్ సన్యాల్  3) జతిన్ దాస్  4) రాజ్‌గురు

**101.** గదర్ పార్టీని ఎపుడు స్థాపించారు?

1) 1911  2) 1913  3) 1915  4) 1917

**102.** రాష్ట్రాల్లో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వం ఏ బ్రిటిష్ ప్రభుత్వ చట్టం ద్వారా కల్పించడమైంది?

1) 1858  2) 1909  3) 1919  4) 1935

**103.** భారత దేశంలో మొదటిసారి జనాభా సేకరణ జరిపించిన వైస్రాయ్ ఎవరు?

1) రిప్పన్  2) లిట్టన్  3) హార్డింగ్  4) మేయో

**104.** కిందివాటిని జతపరచండి.

1) కారన్ వాలీస్  ఎ) రాజ్య సంక్రమణ సిద్ధాంతం
2) డల్హౌసీ  బి) స్థానిక స్వపరిపాలన
3) వెల్లస్లీ  సి) శాశ్వత శిస్తు పద్ధతి
4) రిప్పన్  డి) సైన్యసహకార పద్ధతి

1) 1-డి; 2-సి; 3-ఎ; 4-బి;  2) 1-సి; 2-డి; 3-ఎ; 4-బి
3) 1-సి; 2-ఎ; 3-డి; 4-బి  4) 1-బి; 2-ఎ; 3-సి; 4-డి

**105.** "దివాలా తీసే బ్యాంకు ముందు తేదీ వేసే ఇచ్చిన చెక్కు" అని గాంధీజీ దేని గురించి పేర్కొన్నారు?

1) వేవెల్ ప్రణాళిక 2) ఆగస్టు ప్రతిపాదన

3) క్రిప్స్ రాయబారం 4) కేబినెట్ మిషన్

**106.** ప్రస్తుత భారత న్యాయశాఖా మంత్రి ఎవరు?

1) రవిశంకర్ ప్రసాద్ 2) సదానంద గౌడ 3) వెంకయ్య నాయుడు 4) మనోజ్ సిన్హా

**107.** ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ తయారుచేసిన ఆర్థిక నివేదిక ప్రకారం కిందివాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.

1) నూతన ఆంధ్రప్రదేశ్‌కు 2015 – 16 సంవత్సరపు ఆర్థిక లోటు రూ.17004.91 కోట్లు

2) 2015 – 16 సంవత్సరానికి రెవెన్యూ లోటు రూ.4140.12 కోట్లు

3) రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ఆర్థిక లోటు శాతం 0.69%

4) 2016 – 17 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ లోటు అంచనా రూ.4868.26 కోట్లు

**108.** ముల్కీ నిబంధనల విధి విధానాలను అధ్యయనం చేయడం కోసం బ్రహ్మానంద రెడ్డి నియమించిన కమిటీ ఏది?

1) వాంఛూ కమిటీ 2) థార్ కమిటీ 3) కాసు కృష్ణారెడ్డి కమిటీ 4) ప్రియదర్శన్ కమిటీ

**109.** కిందివాటిలో తొమ్మిదో షెడ్యూల్‌కు సంబంధించి సరికాని సంస్థను గుర్తించండి.

1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ

2) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ

3) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల సమాఖ్య

4) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

**110.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజనపై సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి నియమించిన శ్రీకృష్ణ కమిటీలో సభ్యులు కాని వారిని గుర్తించండి.

1) డా. వీరేంద్ర కౌర్ 2) అబుసలే షరీఫ్ 3) రణ్‌బీర్ సింగ్ 4) వినోద్‌కుమార్ దుగ్గల్

**111.** ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధి సంస్థ కింది ఏ ప్రాంతాన్ని ఆహార ఉత్పత్తుల క్లస్టర్‌గా నిర్ణయించింది?

1) నూజివీడు 2) తెనాలి 3) సత్తెనపల్లి 4) అమరావతి

**112.** కమలనాథన్ కమిటీకి సభ్య కార్యదర్శిగా వ్యవహరించినవారు-

1) ఎల్.వి. సుబ్రమణ్యం 2) పి.వి. రమేష్ 3) ఎస్.ఎస్. రావత్ 4) సత్యనారాయణ

**113.** ఆంధ్రప్రదేశ్‌లోని వెలగపూడిలో తాత్కాలిక సచివాలయాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) మార్చి 28, 2016 2) జూన్ 28, 2016 3) ఏప్రిల్ 28, 2016 4) మే 28, 2016

**114.** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన సంస్థలు-

1) పెట్రోలియం యూనివర్సిటీ 2) గిరిజన యూనివర్సిటీ

3) IIT 4) అన్నీ

**115.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో ఏ సెక్షన్ ప్రకారం నూతన రాజధాని నగరం ఏర్పాటు చేశారు?

1) 7 2) 8 3) 9 4) 10

**116.** ఏపీ విభజనలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన IAS పోస్టుల సంఖ్య-

1) 211 2) 144 3) 112 4) 82

**117.** సంస్థ వేరు, యజమాని వేరు అనే భావన

1) ద్రవ్య కాలమాన భావన
2) గతిశీల సంస్థ భావన
3) వ్యయ భావన
4) ప్రత్యేక అస్థిత్వ భావన

**118.** ఆంధ్రప్రదేశ్‌లో నికర సేద్యపు భూమి అధికంగా ఉన్న జిల్లా ఏది?

1) అనంతపురం
2) విశాఖపట్టణం
3) విజయనగరం
4) శ్రీకాకుళం

**119.** ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత తక్కువగా విస్తరించి ఉన్న నేలలు ఏవి?

1) లాటరైట్ నేలలు
2) ఎర్రనేలలు
3) నల్లరేగడి నేలలు
4) ఒండ్రు నేలలు

**120.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) గంగా కల్యాణ్ యోజన – 1997
2) జవహర్ గ్రామ సమృద్ధి యోజన – 1999
3) లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ – 1997
4) మహిళా సమృద్ధి యోజన – 1990

**121.** సంసద్ ఆదర్శ్ గ్రామ యోజనను ఎపుడు ప్రారంభించారు?

1) 2014, అక్టోబరు 11
2) 2015, అక్టోబరు 11
3) 2014, డిసెంబరు 25
4) 2015, డిసెంబరు 25

**122.** CAPART (కాపార్ట్) ముఖ్య ఉద్దేశం ఏమిటి?

1) గ్రామీణ అభివృద్ధి పథకాలు చేపట్టడం
2) వాయు కాలుష్యాన్ని అదుపు చేయడం
3) కంప్యూటర్ విజ్ఞానాన్ని పెంపొందించడం
4) ఏదీకాదు

**123.** కేంద్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ ఎప్పుడు ఏర్పాటైంది?

1) 2004
2) 2006
3) 2008
4) 1996

**124.** కుటీర లక్ష్మీ పథకం లక్ష్యం ఏమిటి?

1) మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం
2) మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం
3) మహిళా సమాఖ్యల అభివృద్ధికి తోడ్పడటం
4) అన్నీ

**125.** 2015 – 16లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరంగ వృద్ధిరేటు ఎంత?

1) 8.4%
2) 8.5%
3) 8.6%
4) 8.7%

**126.** IADP అంటే ఏమిటి?

1) ఇంటెన్సివ్ అగ్రికల్చర్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం
2) ఇంటెన్సివ్ అగ్రికల్చర్ ఏరియా ప్రోగ్రాం
3) ఇంటెన్సివ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం
4) ఇంటెన్సివ్ అగ్రికల్చర్ డిమానిటైట్ ప్రోగ్రాం

**127.** జన్‌ధన్ యోజన ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) అల్ప ఆదాయ వర్గాలకు ప్రాథమిక సేవలు అందించడం
2) కనీస మొత్తం లేకుండానే ఖాతా తెరిచే అవకాశం
3) ఆర్థిక సమ్మిళితం
4) అన్నీ

**128.** జాతీయ వ్యవసాయ బీమా పథకానికి మరొక పేరు ఏమిటి?

1) రాష్ట్రీయ క్రిషి వికాస్ యోజన
2) రాష్ట్రీయ క్రిషి బీమా యోజన
3) రాష్ట్రీయ క్రిషి నిర్మాణ యోజన
4) రాష్ట్రీయ సమవికాస యోజన

**129.** రైతు జాతీయ కమిషన్ ఛైర్మన్ ఎవరు?

1) డా. ఎం.ఎస్. స్వామినాథన్
2) వర్గీస్ కురియన్
3) ఎస్. సుందర నాయుడు
4) విలియం ఎస్. గాండ్

**130.** ఆంధ్రప్రదేశ్‌లో కోల్డ్ స్టోరేజీలు అధికంగా ఉన్న జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి.

1) గుంటూరు, విశాఖ పట్టణం, కర్నూలు
2) కృష్ణా, గుంటూరు, కర్నూల్
3) కృష్ణా, విశాఖ పట్టణం, నెల్లూరు
4) విశాఖ పట్టణం, గుంటూరు, చిత్తూరు

**131.** భారత దేశంలో క్రమబద్ధ మార్కెట్లు అధికంగా ఉన్న రాష్ట్రం ఏది?

1) ఉత్తర్‌ప్రదేశ్
2) మహారాష్ట్ర
3) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్
4) తమిళనాడు

**132.** కిందివాటిలో ఆంధ్రప్రదేశ్ సంచార రైతు బజార్లు లేని ప్రాంతం ఏది?

1) విజయవాడ
2) గుంటూరు
3) నంద్యాల
4) అనంతపురం

**133.** భూసంస్కరణల ప్రధాన ఉద్దేశం-

1) వ్యవసాయ అభివృద్ధి
2) పేదరిక నిర్మూలన
3) సామాజిక న్యాయం
4) సహకార వ్యవసాయం

**134.** ఆంధ్రప్రదేశ్‌లో కిందివాటిలో భౌగోళిక గుర్తింపు పొందని వస్తువు ఏది?

1) మచిలీపట్నం కలంకారి
2) దుగ్గిరాల పసుపు
3) బొబ్బిలి వీణ
4) తోలు బొమ్మలాట

**135.** సూక్ష్మ రుణాలను భారత్‌లో ఏ బ్యాంకు ప్రవేశపెట్టింది?

1) నాబార్డు
2) రిజర్వు బ్యాంకు
3) స్టేట్ బ్యాంకు
4) ముద్రా బ్యాంకు

**136.** దీర్ఘకాలిక రుణాల కాల పరిమితి .... సంవత్సరాలు.

1) 4 – 8
2) 6 – 12
3) 10 – 15
4) 5 – 20

**137.** 'సహకార ఉద్యమం విఫలమైంది అయితే ఇది తప్పక విజయవంతం అవుతుంది". అని చెప్పినవారు

1) జవహర్‌లాల్ నెహ్రూ
2) వల్లభాయ్ పటేల్
3) మహాత్మా గాంధీ
4) బి. ఆర్. అంబేడ్కర్

**138.** ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1975
2) 1976
3) 1980
4) 1982

**139.** సూక్ష్మ రుణాలను అధికంగా పొందుతున్న వర్గం ఏది?

1) మహిళలు 2) మైనారిటీలు

3) ఎస్సీ, ఎస్టీలు 4) వెనుకబడిన తరగతులు

**140.** భారతీయ మహిళా బ్యాంకును భారతదేశంలో ఎవరి జయంతి రోజున ప్రారంభించారు?

1) ఇందిరా గాంధీ 2) రాజీవ్ గాంధీ

3) మహాత్మా గాంధీ 4) బి. ఆర్. అంబేద్కర్

**141.** డ్వాక్రా పథకం ద్వారా మహిళలకు రివాల్వింగ్ ఫండ్‌ను ఎవరు సమకూరుస్తారు?

1) కేంద్ర ప్రభుత్వం 2) రాష్ట్ర ప్రభుత్వం 3) స్థానిక ప్రభుత్వం 4) ఏదీకాదు

**142.** మహిళా సాధికారత కోసం UNO ప్రత్యేక విభాగాన్ని ఎప్పుడు ఏర్పాటు చేసింది?

1) 2010 2) 1996 3) 2001 4) 2014

**143.** మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకు సంబంధించి ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లు ఏది?

1) 108 2) 110 3) 107 4) 106

**144.** లక్ష్యాలను ఏ హెడ్ కింద సూచిస్తారు?

1) డీటెయిల్డ్ హెడ్ 2) మైనార్ హెడ్ 3) మేజర్ హెడ్ 4) ఏదీకాదు

**145.** పంచాయతీ సంస్థలకు కేటాయించిన ప్రత్యేక మైనర్ హెడ్‌లలో సరైంది ఏది?

1) జిల్లా పరిషత్‌లకు – 196

2) మండల పరిషత్‌లకు – 197

3) గ్రామ పంచాయతీలకు – 198

4) అన్నీ

**146.** ఇరుసాల్ నామా రిజిస్టర్ అంటే ఏమిటి?

1) బిల్ కలెక్టరు రోజువారి వసూలుకు నమోదు చేసే రిజిస్టర్

2) బకాయిల రిజిస్టర్

3) ఆదాయాల రిజిస్టర్

4) 2, 3

**147.** ప్రజా అంచనాల ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) సాంకేతిక అంచనాల్లో అధికారుల పాత్ర తగ్గించడం

2) నాణ్యమైన పన్నులు

3) అవినీతిని అరికట్టడం

4) అన్నీ

**148.** సొంత వాడకాలు ఏ ఖాతాకు చెందినవి?

1) నామమాత్రపు ఖాతా 2) వ్యక్తిగత ఖాతా

3) వాస్తవిక ఖాతా 4) ఏదీకాదు

**149.** వ్యాపార వ్యవహారాలను ముందుగా ఏ పుస్తకాల్లో నమోదు చేస్తారు?

1) ఆవర్జా 2) ఖాతా 3) అంకణ 4) చిట్టా

**150.** స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1997, డిసెంబరు 1 2) 1996, డిసెంబరు 1 3) 1997, అక్టోబర్ 2 4) 1996, అక్టోబర్ 2

## ANSWERS

1-3; 2-2; 3-2; 4-2; 5-4; 6-4; 7-4; 8-3; 9-4; 10-3; 11-1; 12-4; 13-1; 14-2; 15-3; 16-1; 17-2; 18-2; 19-1; 20-4; 21-3; 22-4; 23-2; 24-1; 25-3; 26-3; 27-3; 28-2; 29-2; 30-1; 31-3; 32-1; 33-2; 34-3; 35-1; 36-2; 37-1; 38-1; 39-1; 40-3; 41-2; 42-1; 43-2; 44-2; 45-2; 46-1; 47-1; 48-3; 49-2; 50-1; 51-4; 52-3; 53-2; 54-2; 55-1; 56-4; 57-2; 58-1; 59-4; 60-1; 61-2; 62-4; 63-1; 64-2; 65-1; 66-3; 67-2; 68-2; 69-3; 70-1; 71-4; 72-2; 73-3; 74-1; 75-2; 76-4; 77-4; 78-2; 79-3; 80-1; 81-2; 82-3; 83-4; 84-4; 85-1; 86-3; 87-4; 88-2; 89-1; 90-2; 91-2; 92-2; 93-2; 94-4; 95-2; 96-4; 97-4; 98-2; 99-4; 100-3; 101-2; 102-3; 103-2; 104-3; 105-3; 106-1; 107-3; 108-1; 109-3; 110-1; 111-1; 112-2; 113-2; 114-4; 115-1; 116-1; 117-4; 118-3; 119-1; 120-4; 121-1; 122-1; 123-1; 124-1; 125-1; 126-1; 127-4; 128-2; 129-1; 130-2; 131-3; 132-3; 133-3; 134-2; 135-1; 136-4; 137-1; 138-1; 139-1; 140-1; 141-2; 142-1; 143-1; 144-1; 145-4; 146-1; 147-4; 148-2; 149-4; 150-1.

**(ఈ ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీప్రజ్ఞా స్టడీ సర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది.)**

www.eenadupratibha.net